# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం । 7 నవంబర్ 2024 । ■ 11 పేజీలు




## మంచిర్యాల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

■ 12 మంది విద్యార్థులు అస్వస్థత ■ ఇద్దరు విద్యార్థుల పరిస్థితి విషమం ■ హైదరాబాద్ కిమ్స్‌కు తరలింపు ■ మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స ■ విద్యార్థులు అంతా క్షేమంగా ఉన్నారు ■ కలెక్టర్ కుమార్ దీపక్



# సర్వే స్టార్ట్

- ఇంటింటికి వెళ్తున్న ఎన్యుమరేటర్లు
- ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో జాతరా ప్రారంభమైన సమగ్ర కుటుంబ కులగణన సర్వే..
- అవగాహన కల్పిస్తున్న కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు..
- తొలి మూడు రోజుల పాటు కుటుంబాల గుర్తింపు
- అధికారుల రాకతో గ్రామాల్లో పండుగ వాతావరణం
- విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన ఆదిలాబాద్ కలెక్టర్

ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పేరిట కులగణన ప్రక్రియ మొదలైంది. కులాలవారీగా.. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి స్థితిగతులపై ఈ సర్వేలో సమాచారాన్ని సేకరించనున్నారు. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి.. తగిన ప్రణాళికలు రూపొందించి అమలుచేయడమే ఈ సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మొత్తం 56 ప్రశ్నలతో ప్రతి కుటుంబానికీ చెందిన సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ ప్రక్రియ 3 వారాల పాటు నెలంతా కొనసాగనుంది. మొదటి మూడు రోజులపాటు కుటుంబాలను గుర్తించే పనిలో ఉన్నారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కార్యక్రమం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జాతరలా మొదలైంది. తొలి రోజైన బుధవారం ఉదయం నుంచే ఎన్యూమరేటర్లు క్షేత్రంలోకి దిగి కార్యాచరణ ప్రారంభించారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక గైడ్ లైన్స్ మేరకు సర్వే నిర్వహణకు కేటాయించిన సిబ్బంది గ్రామాల్లో, పట్టణంలోని ఆయా వార్డుల్లో హౌస్ లిస్టింగ్ మొదలుపెట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్ అతికించారు. ఫలానా రోజు వారి వద్దకు వస్తా రోనన్న సమాచారాన్ని ఆయా కుటుంబాల సభ్యులకు సర్వే సిబ్బంది తెలపడం కనిపించింది. ప్రజల నుంచి మంచి స్పందన ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆయా జిల్లాల కలెక్టర్లు సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. తొలి మూడు రోజులు వరుసగా హౌస్ లిస్టింగ్ పకడ్బందీగా చేపట్టాలని సూచిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి స్టిక్కర్లు అతికిస్తున్నారు. ఈనెల 9న వివరాలు నమోదు చేస్తామని సమగ్ర కుటుంబ సర్వేలో ఏయే అంశాలు చెప్పాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



### విద్యార్థినుల ఆరోగ్యంపై
## ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

■ మహిళా కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు ఈశ్వరీబాయి, నీలాదేవి..

గిరిజనఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకో వాలని మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరీబాయి, ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి పేర్కొన్నారు. బుధవారం వారు గిరిజన ఆశ్రమ పాఠ శాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల ఆరోగ్య పరిస్థి తులను అడిగి తెలుకుసున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన, మంచినీటి వసతులపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం చేస్తున్న వంటకాలను పరిశీలించారు. వంటశాలను ఎప్పటికప్పుడు వంటసామగ్రిని శుభ్రంగా కడిగి వంట చేయాలన్నారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినుల ఆరోగ్యంపై వాకబు చేశారు.

### గర్భిణుల మరణాలు
## తగ్గించేందుకు చర్యలు

గర్భస్థ మహిళల మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో గర్భస్థ మరణాలపై వైద్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భం దాల్చిన వెంటనే మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, హైరిస్క్ గర్భిణులను గుర్తించాలన్నారు.



## అప్పు కట్టకుంటే.. ఆడవాళ్లను వివస్త్రల్ని చేస్తాం



- వ్యాపారుల వేధింపులతో బాసర గోదావరిలో దూకిన కుటుంబ సభ్యులు
- గోదావరిలో తండ్రీకూతరు గల్లంతు..
- తల్లి ప్రాణాలు కాపాడిన స్థానికులు
- కొనసాగుతున్న గాలింపు చర్యలు
- బాధితులు నిజామాబాద్ జిల్లా న్యాల్‌కల్‌కు చెందిన వారు..

అప్పుల బాధకు తాళలేక ఓ కుటుంబం గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు యత్నించగా తండ్రీకూతుళ్లు గల్లంతయ్యారు. తల్లిని స్థానికులు కాపాడారు. నిజామాబాద్ జిల్లా న్యాల్‌కల్‌కు చెందిన వేణు, అనురాధ దంపతులు కాగా వారికి కూతురు పూర్ణిమ ఉంది. ఇద్దరు వ్యాపారస్తులు రోషన్, వికాస్ దగ్గర సుమారు రూ.3 లక్షల అప్పు తీసుకున్నారు. అప్పు కట్టకుంటే మీ కూతురు సంగతి తేలుస్తామని, ఇంటికి మనుషులను పంపి ఆడవాళ్లను వివస్త్రలను చేస్తామని బెదిరించారు. దీంతో గత్యంతరం లేక ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుని గోదావరి ముగ్గురూ నదిలోకి దూకారు.

### పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా
## 4200 ఎకరాలకు సాగునీరు



### ప్రజల ఆస్తులను రక్షించే
## శిక్షణను నేర్చుకోవాలి

ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

# ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

- మంచిర్యాల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్
- 12 మంది విద్యార్థులు అస్వస్థత
- ఇద్దరు విద్యార్థుల పరిస్థితి విషమం
- హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రికి తరలింపు
- మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స



**మంచిర్యాల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయింది. దీంతో 12 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇది గమనించిన సిబ్బంది హుటాహుటిన విద్యార్థులను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆశ్రమ పాఠశాల సిబ్బంది అధికారులకు సమాచారం అందించడంతో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను వారు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం విద్యార్థులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఆసిఫాబాద్ జిల్లాలో ఓ స్కూల్ విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురై తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంచిర్యాల ఆసుపత్రిలోనే వారు చికిత్స పొందుతున్నారు. అందులో ఇద్దరు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అక్కడ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నిన్న నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్లోని భోజనం తిని పలువురు విద్యార్థులు, పాఠశాల సిబ్బంది అస్వస్థతకు గురయ్యారు. అందులో ఒకరు మృతి చెందారు. అంతలోనే మంచిర్యాల జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలోనూ ఫుడ్ పాయిజన్ కావడంతో అందరూ ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు, హాస్టల్ సిబ్బంది నాణ్యమైన భోజనంపై శ్రద్ధ వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. బయటి మార్కెట్లో, హోటళ్లలో కల్తీ నూనె, వస్తువులు వాడకంతోనే ఇలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్, సిబ్బంది పర్యవేక్షణ చేస్తూ ఉండాలని, కల్తీ విక్రయాలపై ఉక్కు పాదం మోపాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థులంతా క్షేమంగానే ఉన్నారు..

### ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

**మంచిర్యాల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాలలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థులంతా క్షేమంగానే ఉన్నారని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు బుధవారం తెలిపారు. ఉదయం కిచిడి తిని ఒక్కరు మాత్రమే స్వల్ప అస్వస్థతకు గురవగా, ముందస్తు జాగ్రత్తగా మరో 11 మందిని ఆస్పత్రికి తరలించామన్నారు. విద్యార్థుల అనారోగ్యాన్ని రాజకీయాలకు వాడుకోవడం దారుణమని, మాజీ మంత్రి హరీష్ రావు ఏ ఆశ్రమ పాఠశాలకైనా వచ్చి ఫుడ్ మెనూ పరిశీలించాలని సవాల్ విసిరారు.

## విద్యార్థులు అంతా.. క్షేమంగా ఉన్నారు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాల పట్టణంలోని సాయి కుంట ప్రాంతంలో గల గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలోని 10వ తరగతికి చెందిన 12 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, వీరిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి ప్రత్యేక వైద్య నిపుణుల సమక్షంలో వైద్య సేవలు అందించడం జరుగుతున్నదని, ప్రస్తుతం అందరి విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. వీరి అనారోగ్యానికి కారణం తెలుసుకునేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు త్రాగునీరు, ఆహారం నమూనాలను సేకరించడం జరిగిందని, పాఠశాలలో ఇతర విద్యార్థుల ఆరోగ్య పరీక్షల నిమిత్తం ప్రత్యేక వైద్య నిపుణులను పంపించి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ఆర్.ఓ. ప్లాంట్ ద్వారా త్రాగునీటిని అందించడం జరుగుతుందని, విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులు త్రాగునీరు, ఆహారాన్ని మరియు అస్వస్థతకు గురి అయిన విద్యార్థులు తమ ఇంటి వద్ద నుండి తెచ్చుకున్న పచ్చడిని కూడా పరీక్షల నిమిత్తం పంపించడం జరిగిందన్నారు. మీడియా ప్రతినిధులు వాస్తవ సమాచారాన్ని అందించి ప్రజల భయాందోళనలు తొలగించేందుకు సహకరించాలని తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత



**ఇచ్చోడ, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఎల్లమ్మ గూడా ప్రాంతం నుంచి అక్రమంగా కలప తరలిస్తుందని సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు మాటు వేసి అక్రమంగా కలప తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు.ఇచ్చోడ అటవీశాఖాధికారి తెలిపిన వివరాల ప్రకారం ఎల్లమ్మ కూడా ప్రాంతం నుంచి అక్రమంగా కలపను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు మన్నాపూర్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అటవీశాఖ అధికారులను చూసిన కలప స్మగ్లర్లు వాహనాన్ని దారి మళ్లించి తీసుకెళ్తుండగా చించోలి ఎక్స్ రోడ్ సమీపంలో వాహనాన్ని అడ్డగించి పట్టుకోగా అందులో 70000 రూపాయల విలువ చేసే టేకు సైజులు స్వాధీనం చేసుకోని వాహనంతో పాటు టేక్ సైజులను అటవీశాఖ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేసినట్లుఅటవీ శాఖ అధికారి తెలిపారు.

# బాసర గోదావరిలో ఆత్మహత్యకు పాల్పడ్డ కుటుంబం

- తండ్రి, కూతురు మృతి..
- కొనసాగుతున్న గాలింపు చర్యలు
- తల్లిని కాపాడి ఒడ్డుకు చేర్చిన స్థానికులు
- అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం
- మూడు లక్షల అప్పుకుచక్ర వడ్డీతో వేధింపులు

**బాసర, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**



అప్పుల బాధ తాళలేక ఓ కుటుంబం బలైంది. పూర్తి వివరాల్లోకెళితే నిజామాబాద్ జిల్లా కేంద్రంగా చిరు వ్యాపారం చేసుకునే ఒక కుటుంబం అప్పుల వాళ్ళ వేధింపులకు తాళలేక తనువు చాలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందుకుగాను బుధవారం బాసర గోదావరికి కుటుంబ సమేతంగా చేరుకొని మొదటి ఘాట్ వద్ద గోదావరిలో దిగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయితే తండ్రి కూతురు గల్లంతవగా అక్కడ ఉన్న స్థానికులు తల్లిని కాపాడారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాల్కల్ రోడ్‌లో ఉప్పలించి వేణు, అతని భార్య అనురాధ, కూతురు పూర్ణిమ నివాసం ఉంటున్నారు. గంజ్‌మార్కెట్లో ఇద్దరు వ్యాపారస్తులైన రోషన్, వికాస్‌ల దగ్గర సుమారు 3 లక్షల రూపాయల అప్పు తీసుకున్నారు. చక్రవడ్డీ వేసి అప్పు కట్టమని లేకుంటే వయసున్న నీ కూతురు సంగతి తెలుస్తామని, ఇంటికి మనుషులను పంపి ఆడవాళ్ళను అవివస్త్రలను చేస్తానని బెదిరించడంతో గత్యంతరం లేక ఆత్మహత్యకు తెగబడ్డామని బాధితురాలు అనురాధ సంఘటన స్థలం వద్ద చేరుకున్న పోలీసులకు తెలిపారు. ఎస్ఐ మహేష్ సీఐ మల్లేష్ సంఘటన వివరాలు నమోదు చేసుకున్నారు.



## విజయ స్టీల్ బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే

### గ్రామీణ ప్రాంతం నుంచే మార్పు మొదలవుతుంది
### రాబోయే తరానికి ప్లాస్టిక్ అంటే తెలియకుండా చేయాలి
### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని కుచులపూర్ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి విజయ స్టీల్ బ్యాంకును బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి ప్లాస్టిక్ నిర్మూలన కోసం అందరితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు మహిళ సభ్యులు శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలంటే మహిళల ప్రచారమే ఎక్కువ అవసరమని మహిళలు తలచుకుంటే ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యమేనని అన్నారు.ప్రారంభించిన స్టీల్ బ్యాంకు మంచి మార్పు తీసుకొస్తుందని భావిస్తున్నానని అన్నారు. ఇక్కడ ప్రారంభించిన మొదటి స్టీల్ బ్యాంకుగా ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రమేష్,ఎంపిఒ జీవన్ రెడ్డి, ఎఎంసి చైర్మెన్ బొడ్డు గంగారెడ్డి,ఏ కుచులపూర్ తాజా మాజీ సర్పంచ్ కొమ్ము చంద్ర మోహన్,బోథ్ తాజా మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్,దన్నూర్ తాజా మాజీ ఎంపిటిసి నారాయణ్ రెడ్డి, మహిళ సభ్యులు, ఐకేపీ సిబ్బంది, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**బేల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాధిక పాల్గొని మాట్లాడారు. మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భగవాండ్లు పాల్గొన్నారు.





## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ మండలం బీర్సాయిపేటలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వెడ్మబొజ్జు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగులు చేస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. డిఆండిఏ ద్వారా వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, రైతులు ఈకేంద్రానికి వచ్చి వడ్లను విక్రయించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లయ్ మేనేజర్ సుధారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర రహదారిపై ప్రమాదాల నియంత్రణకు చర్యలు

**బోథ్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

కొద్ది రోజులుగా తలమడుగు మండలంలోని అంతరాష్ట్ర రహదారిపై ప్రమాదాలు పెరిగిన నేపథ్యంలో వాటి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ వాహనాలను నడపాలని ఎస్సై అంజమ్మ అన్నారు. ఆటోలు, ఇతర వాహనాల్లో అధిక స్పీడుతో పాటు పరిమితికి మించి ప్రయాణికులతో ప్రయాణం చేయకూడదన్నారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నేరడిగొండ, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

నేరడిగొండ మండల కేంద్రంలో గల దర్శిని జిన్నింగులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతును శాలువాతో సన్మానించి పత్తితో వచ్చిన ఎడ్ల బండికి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు తేమ విషయంలో సహకరించాలని ఆదిలాబాద్ జిల్లాలో మంచు ఎక్కువగా పడే సందర్భంగా తేమ శాతం ఎక్కువ చూపిస్తుందని దాని వల్ల రైతులు నష్టపోతారని అన్నారు. ప్రభుత్వం రైతుల పక్షాన ఆలోచించి మద్దతు ధర పెంచాలన్నారు. ఈ సందర్భంగా సీసీఐ అధికారులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ట్రైనీ కలెక్టర్‌కు సన్మానం

**ఉట్నూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

పదవీ బాధ్యతలు స్వీకరించిన అభిజ్ఞాన్ మలవియాను ఎంఆర్ఓ కార్యాలయంలో బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే చేయాలి



**ఇంటింటి కుటుంబ ఇండ్ల జాబితా సర్వేలో ఈవీ నంబర్, మ్యాప్ ద్వారానే ఇళ్లను సర్వే చేయాలి**

**టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆదేశాలు గైడ్ లైన్స్ ప్రకారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని, పూర్తి సర్వే కు సంబందించి బుక్ లెట్ ప్రభుత్వం నుండి రాబోతున్నదని, ఎల్లుండి పూర్తి సర్వే అన్ని వివరాలతో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మెటీరియల్ సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందని, బుధవారం జరిగిన పొరపాట్లు మళ్ళీ జరుగకుండా అప్రమత్తంగా ఉండి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, సొంత నిర్ణయాలు తీసుకోకుండా , ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం సర్వే నిర్వహించాలని, ఎక్కడైనా పొరపాట్లు జరిగితే మళ్లీ మొదటి నుండి సర్వే నిర్వహించాలన్నారు. గ్రామాల్లోని ప్రజలు పొలాల కు ఉదయం వెళతారు గనుక ఇంట్లో ఉన్న సమయం లో తొందరగా వెళ్ళి సర్వే నిర్వహించాలని, సెల్ఫ్, డిక్లరేషన్ భాష, కోడ్‌లను జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్స్, కంప్యూటర్ సిస్టమ్స్, ఏర్పాట్లు చేయాలన్నారు.

## బేలలో సోయా రైతుల ధర్నా

**బేల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ఎలాంటి తేమ శాతం లేకుండా రైతులు పండించిన సోయా పంటను బేషరతుగా కొనుగోలు చేయాలని బేల మండల కేంద్రంలోని అంతరాష్ట్ర రోడ్డుపై బుధవారం రైతులు ధర్నా చేపట్టారు. ఈ మేరకు రైతులు రోడ్డుపై బైఠాయించారు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ రఘునాథ్ రావు రైతుల సమస్యలను తెలుసుకొని సంబంధిత మార్కెట్ అధికారులను పిలిపించి సమస్యలు పరిష్కరించారు. దీంతో రైతులు ధర్నాను విరమించి మార్కెట్ యార్డ్‌లో సోయా కొనుగోలు యధావిధిగా సాగింది.



# ప్రతీ గ్రామం ముక్రా (కె)ను ఆదర్శంగా తీసుకోవాలి



**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఇచ్చోడ, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ప్రతీ గ్రామం ముక్రాకె గ్రామాన్ని ఆదర్శంగా తీసుకున్నట్లయితే గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సిద్దిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం రోజున మండలంలోని ముక్రా (కె) గ్రామా న్ని సందర్శించి సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన అనంతరం గ్రామంలో చెత్తతో వర్మిక ంపోస్టు తయారీ, హరితహారం కార్యక్రమాన్ని పరిశీ లించారు. మొక్కలు నాటడం గొప్ప కాదని, వాటిని నాటిన మొక్కలను బతికించుకోవడం గొప్ప అని ముక్రా (కె) గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలను వందశాతం అమలు చేస్తూ నాటిన ప్రతీ మొక్కను బతికించుకుని దేశానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. వర్మికంపోస్టు తయారు చేసి వాటిని విక్రయిస్తూ గ్రామ పంచాయతీ స్వయం సమృద్ధి సాధించి దేశంలోనే నెంబర్ వన్ గ్రామపంచాయతీగా నిలిచి అందరికి ఆదర్శంగా ఉంటుందని అన్నారు. ముక్రా కె గ్రామాన్నిప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ముందుకువెళ్లాలని అన్నారు. వర్మికంపోస్టు తయారితో పాటు గ్రామంలోని హరితవనాన్న పరిశీలించారు. ఆయన వెంట జిల్లా పరిషత్ సిఇఓ జితేందర్ రెడ్డి, సర్పంచ్ గాడిగె మీనాక్షి, ఎంపీటీసీ సభ్యుడు సుభాష్, అధికారులు, గ్రామస్థులున్నారు.



# ప్రత్యేక తరగతుల నిర్వహణ

**బోథ్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కౌట(బి) లో బుధవారం పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తల్లితండ్రులు పిల్లలను ఇంటి వద్ద ఒక ప్రణాళిక బద్ధంగా చదివించడం రాయించడం చేయాలని, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి ప్రతిరోజు వారిని బడికి పంపాలి. ఇంట్లో , పాఠశాలలో క్రమశిక్షణతో పిల్లలను ఉంచాలని తెలిపారు. వార్షిక పరీక్షల దృష్టిలో పెట్టు-కొని జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం నుండి సాయంత్రం 4.15 నుండి 5.15 నిమిషాల వరకు ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పడం జరిగింది. సమావేశంలో పాల్గొన్న గ్రామ విడిచైర్మన్ బాడాల శ్రీకాంత్ రెడ్డి పిల్లలకి స్నాక్స్ అందజేయడంలో తమ వంతు కృషి చేస్తామన్నారు. అప్పటివరకు తరగతి ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి నవంబర్ మాసానికి స్నాక్స్ అందజేస్తారన్నారు.ప్రధానోపాధ్యాయులు శశిధర్ రెడ్డి, ఏఏ పీ సి చైర్మన్ షేక్ ఫర్జానా, ఉపాధ్యాయులు గంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరామ్ పాల్గొన్నారు.



విలేకరులు కావలెను

ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.. ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.

ఆదిలాబాద్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను

ఆదిలాబాద్ రూరల్, జైనాథ్, గుడిహత్నూర్, మావాల, సిరికొండ, నేరడిగొండ బజార్‌హత్నూర్, ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, తాంసి, భీంపూర్ తలమడుగు, బేల

ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition

ఆసక్తి ఉన్నవారు 9440977660, 9110718194 నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
మంచిర్యాల జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY



# విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, విద్యార్థుల తల్లి దండ్రులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని సాయి కుంట గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో అస్వస్థతకు గురై జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న 10వ తరగతి చదువుతున్న 12 మంది విద్యార్థులను మంచిర్యాల ఏసిపి ప్రకాష్, ఆర్ఎంఓ శ్రీధర్‌లతో కలిసి పరామర్శించారు. విద్యార్థుల అనారోగ్యానికి కారణం తెలుసు కునేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులతో త్రాగునీరు, ఆహారం నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, పాఠశాలలో ఇతర విద్యార్థుల ఆరోగ్య పరీక్షల నిమిత్తం ప్రత్యేక వైద్య నిపుణులను పంపించి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు తమ ఇంటి వద్ద నుండి తెచ్చుకున్న పచ్చడిని తినడం వల్ల అస్వస్థతకు గురయ్యారని నిర్ధారించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుం టామని తెలిపారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**బెల్లంపల్లి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

తెలంగాణలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం కన్నెపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. విద్యార్థినులకు స్వీట్లు పంపిణీ చేసి సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

## తహసీల్దార్ ఎదుట బైండోవర్

**జన్నారం, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

కిష్టాపూర్ గ్రామానికి సంబంధించిన విలేజ్ వాట్సాప్ గ్రూప్‌లో ఆ గ్రామానికి సంబంధించిన అంశాలపై చర్చిస్తూ ఒకరిని ఒకరు బూతులు తిట్టుకుంటూ, ఒక రిని ఒకరు రెచ్చగొట్టే విధంగా వాయిస్ మెసేజ్లు పంపు కుంటూ గ్రామంలో శాంతి భద్రత లకి విఘాతం కలి గించేలా చేసినందున ముందస్తు జాగ్రత్త గా వాసల నరేష్,గట్టు మహేష్,ఓడిపెల్లి రాజేష్ అను ముగ్గురిని స్థానిక తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేశారు దీన్ని ఉద్దేశిస్తూ వాట్సాప్ గ్రూప్‌ల్లో కుల మతాలను ఉద్దే శించి, రాజకీయ పార్టీ లను ఉద్దేశించి గాని ఇరు వర్గాల మధ్యగాని గొడవలు పెట్టే విధంగా పోస్టు పెట్ట కూడదని ఎస్సై గుండేటి రాజ వర్ధన్ తెలిపారు.

## 27 మందికి ఆసుపత్రిని శుభ్రపరచాలని శిక్ష

**మంచిర్యాల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబ డిన 27 మందికి బుధవారం న్యాయస్థానం వారం రోజులు జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో శు భ్రపరిచే పనులు చేపట్టాలని తీర్పు ఇచ్చింది. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కమ్యూనిటీ సర్వీస్ శిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్‌పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా



**జన్నారం, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఆ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయ క్ అన్నారు. బుధవారం మండలం కలమడుగు తండా కి చెందిన పార్టీ కార్యకర్త అనిల్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరా మర్శించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో మాట్లా డారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిపాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుంది అన్నారు. కార్యక్ర మంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్ మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి భరత్ కుమార్, జిల్లా కార్యదర్శి గంగాధర్ ఉన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ



**తాండూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

తాండూర్ సర్కిల్ కార్యాలయం,మాదారం పోలీస్‌స్టేషన్‌ను డీసీపీ భాస్కర్ బుధవారం తనిఖీ చేశారు. ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీక రించారు. అనంతరం రిసెప్షన్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, స్టేషన్ రైటర్, ప్రాసెస్ అప్లికేషన్‌ల ద్వారా తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల ఫైల్స్, రికార్డుల ను పరిశీలించారు. డీసీపీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మెలగాలన్నారు. గ్రామాల్లో గస్తీ పెంచాలని, డయల్ 100 ఫిర్యాదుకు వేగంగా స్పందించాలన్నారు. ఏసీపీ రవికుమార్, సీఐకుమారస్వామి, ఎస్ఐ సౌజన్య పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్ష ఫీజు గడువు పెంపు



**బెల్లంపల్లి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యా ర్థినీ విద్యార్థులు 1, 3, 5వ సెమిస్టర్ల రెగ్యులర్, బ్యాక్లాగ్ పరీక్ష ఫీజులను చెల్లించడానికి గడువును ఈనెల 11వ తేదీ వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పరీక్షల నిర్వహణ అధికారిని రేష్మ ఎం ఏ, తెలిపారు. ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఫీజు గడువు చెల్లింపు తేదీలను పొడిగించారని పేర్కొన్నారు. పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా 11వ తేదీ వరకు ఆన్లైన్లో చెల్లించవచ్చని వివరించారు. కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యా సంవత్సరాలు పూర్తి చేసుకుని బ్యాక్లాగ్ పరీక్షలు రాయా లనుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులకు సంబంధించిన విద్యార్థులు ఈ విషయమై కళాశాల కార్యాలయంలో పని దినాల్లో, పని వేళల్లో సంప్రదించాలని కోరారు. ఫీజులు చెల్లించిన విద్యార్థులు సంబంధిత పత్రాలను కళాశాల కార్యాలయంలో అందజే యాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సూచించారు.

# లెదర్ పార్కు స్థలానికి హద్దులు పెట్టండి



**మందమర్రి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ప్రాణహిత కాలనీ సమీ పంలో గల లెదర్ పార్కు మధ్యలో నుంచి వేసి న రోడ్డును నిలిపివేయాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సింగరేణి అధికారులను ఆదే శించారు. బుధవారం లెదర్ పార్కును సంద ర్శించారు. సింగ రేణి అధికారులు, కేకే 1 గ్రూపు ఏజెంట్ రాందాస్‌తో కలిసి పార్కు మ్యాప్‌ను పరిశీలించారు. సింగరేణి, రెవెన్యూ సంయుక్త సర్వే నిర్వహించి లెదర్ పార్కుకు కేటాయించిన 25 ఎకరాలకు హద్దులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరి శ్రమలను ప్రారంభించడా నికి ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు.

**కేసీఆర్ కుంభకోణాలపై విచారణ చేపట్టాలి**

బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం చేసి న కుంభకోణాలపై విచారణ చేపట్టాలని ముఖ్య మంత్రిని కోరానని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. పలు వార్డుల్లో ఆయన మార్నింగ్ వాక్ నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వినతిపత్రాలు స్వీకరించారు. అనం తరం విలేకరులతో మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కుటుంబం అభివృద్ధిలో అందనంత స్థాయికి చేరుకుందన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ ఫెల్యూర్ లీడర్ అని, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క స్థానం గెల వలేదన్నారు. కుటుంబ సర్వేపై ప్రతిప క్షాల విమర్శలు విడ్డూరంగా ఉందని ధ్వజమెత్తారు. ఇంటింటి సర్వేతోనే సామాజిక వర్గాల చే యూ త, అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

## జనహిత అన్నపూర్ణ ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 290 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్య క్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకా రంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్ర మం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021న ప్రారంభించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్య క్రమం నిర్వహిస్తున్నామని బుధవారంతో 290వ సారి దాత జనహిత సేవా సమితి శ్రేయోభిలాషి పేరు తెలపడం ఇష్టం లేని గుప్త దాత గారు యా చకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపా రులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చే దుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరి గిందని సుమారు 180 మం దికి అన్నదానం చేయడం జరిగిందని కార్యక్రమం విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
మంచిర్యాల జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
మంచిర్యాల, నస్పూర్, లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్, చెన్నూరు, బెల్లంపల్లి, కాసిపేట, తాండూరు, భీమిని, నెన్నెల, వేమనపల్లి, భీమారం, కోటపల్లి, జైపూర్, మందమర్రి, జన్నారం
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
కుమరం భీం జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY


## సర్వే సక్రమంగా జరిగేలా చూడాలి

**బెజ్జూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండలంలో కుల గణన సర్వే సక్రమంగా జరిగేలా చూడాలని తహసీల్దార్, ఎంపీడీవో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో బుధవారం ఆదివాసి కొలవార్ సేవా సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఆదివాసి కొలవార్ సేవా సంఘం బెజ్జూర్ మండల అధ్యక్షులు పెద్దల సంతోష్ మాట్లాడు తూ కోలవార్ కులంకు చెందిన వారందరి వివరములు ఒకే విధంగా ఉండేటట్లు ఎన్యుమారెటర్లకు తగు సమాచారం ఇచ్చి మా కులగణన సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఆదివాసి కోలవార్ నాయకులు, ఉద్యోగ సంఘాలు, విద్యావంతులు, మహిళలు, బాధ్యత తీసుకోని సర్వేలో కోలవార్ అని రాయించాలన్నారు. కార్యక్రమంలో బెజ్జూర్ మండల ఉపాధ్యక్షులు మనేపెల్లి మల్లేష్, కొమురం భీం జిల్లా సహాయక కార్యదర్శి పోల్క వెంకటేష్, నాయకులు బుర్రి భీమేష్, మేకల రాజు, గొర్రిపెల్లి రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత చేపపిల్లలు పంపిణీ



**బెజ్జూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని గోల్లబాయ్ చెరువులో బుధవారం మత్స్య శాఖ వారి ఆధ్వ ర్యంలో చేప పిల్లలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికా రులు ఫిషరీష్ ఫీల్డ్ ఆపిసర్ మధుకర్, నరేష్,రామ్ రాజ్, గ్రామ పంచాయితీ కార్యదర్శి తుకారం, గంగపుత్ర సంఘం అధ్యక్షులు సూర్ల ఇస్తారి,కుల సంఘం సభ్యులు బాలయ్య, బిచ్చయ్య, వాగయ్య, శ్రీనివాస్, మల్లేష్, సురేష్ పాల్గొన్నారు.

## బాలికల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

### కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

బాలికల విద్య,ఆరోగ్యంపై ప్రత్యేకదృష్టి సారి స్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నా రు. బుధవారం కలెక్టరేట్‌లోఏఎస్పీ ప్రభాకర్‌రావు, ఎమ్మెల్యే కోవలక్ష్మి, జిల్లా సంక్షే మశాఖాధికారి భాస్కర్‌తోకలిసి జిల్లామహిళా, శిశుసంక్షేమ శాఖఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జా తీయ బాలికలదినోత్సవ కార్యక్రమానికి హాజ రయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ బాలికలు తమఆరోగ్యంపై శ్రద్ధవ హించా లని, ఏకగ్రాగతతో కష్టపడిచదివి ఉన్నతస్థానాన్ని చేరుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల సంక్షేమంలో భాగంగా విద్య,వైద్యంవంటి ఎన్నో కార్యక్ర మాలు చేపడు తున్నాయన్నారు. బేటి బచావో- బేటి పడావో కార్యక్రమం ద్వారా బాలికలసంక్షేమం కోసం కృషిచేస్తామన్నారు. బాలి కలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా లో 32బాలికల ఆశ్రమపాఠశాలలు, కస్తూర్బాగాంధీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినులకు నిర్వహించి నపోటీల్లో గెలుపొం దినవారికి బహుమతులు ప్రదానంచే శారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తా రాం, జీసీడీవో శకుంతల, పీఏసీఎస్‌చైర్మన్ అలీబీన్ అహ్మద్ పాల్గొన్నారు.







# ఫిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకోవాలి

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డీవీశ్రీనివాస రావు

**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవా లని ఎస్పీ డీవీశ్రీనివాస రావు అన్నారు. చింతల మానేపల్లి, సిర్పూర్(టి) మండల కేంద్రాల్లోని పోలీ సుస్టేషన్లను బుధవారం ఆయన సందర్శిం చారు. ఈసందర్భంగా పోలీసుసిబ్బంది విధులగురించి ఎస్సైని అడిగి తెలుసుకు న్నారు. పోలీసుస్టేషన్‌లో కేసులకు సంబంధించిన ఫైళ్లను, పోలీసుస్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారులతో మ ర్యాదగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలన్నారు. ప్రజాఫిర్యాదులలో ఎటువంటి జాప్యంచేయకుండా తక్ష ణమే స్పందించాలని సూచించారు. నేరదర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం సద్విని యోగం చేసుకోవా లని, రికార్డులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉం చాలన్నారు. మహారాష్ట్రలో ఎన్నికల నేపథ్యంలో జిల్లాసరిహద్దు చెక్‌పోస్టులలో అప్రమత్తంగా ఉం డాలన్నారు. అనంతరం పోలీసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఎస్పీ రా మానుజం, సీఐ రమేష్, ఎస్సై నరేష్ పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

**కాగజ్‌నగర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**



కాగజ్‌నగర్ మండలం ఆరగుడా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా గత నెలలో పదవి విరమణ పొందిన దుప్త శంకర్‌కుమార్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జెడ్‌పిఎస్‌ఎస్ ఆరెగూడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్ష చంద్రశేఖర్ ముఖ్యఅతి థిగా పాల్గొని కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ కుమార్ శేష జీవితం ఆరోగ్యంగా ఉండాలనిఅన్నారు. పిఆర్టియు కొమురం భీం జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ శంకర్ కుమార్ సేవలను కొనియాడారు. అనంతరం పాఠశాల కమిటీ మాజీ చైర్మన్ పేరెంట్స్ కమిటీ సభ్యులు సంతోష్, గణపతి దామోదర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**మంచిర్యాల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**



సైబర్ నేరాల పట్ల సీనియర్ సిటిజన్లు అవగాహన కలిగి ఉండాలని బుధవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. తెలియని నంబర్ల నుంచి ఫోన్ కాల్స్ వస్తే ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని, వాట్సాప్, వీడియో కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యధిక లాభాలు వస్తాయని చెబితే ఆశ పడవద్దని, డిజిటల్ అరెస్టులకు భయపడొద్దని తెలిపారు. మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేయాలని కోరారు.



### మెరుగైన క్యాడర్ స్కీం, ప్రమోషన్

## పాలసీల కోసం కృషి చేస్తాం

**శ్రీరాంపూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

సంస్థ అభివృద్ధి, ఆస్తుల పరిరక్షణలో సింగరేణి సంస్థలో విధులు నిర్వరి స్తున్న ఎస్ అండ్ పిసి సిబ్బందికి మెరుగైన క్యాడర్ స్కీమ్‌ంప్రమోషన్ పాల సీలకై ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ కృషి చేస్తున్నారని ఏరి యా బ్రాంచ్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు అన్నారు. బుధవారం ఐ ఎన్ టియుసి యూనియన్ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ పూదరి సాంబయ్య అధ్యక్షతన సిబ్బంది సమస్యల పైన ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ అడిషనల్ మేనేజర్ జక్కారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బ్రాంచ్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు మాట్లా డుతూ.. సిబ్బందికి స్థానికంగా క్వార్టర్ల కేటాయింపు, ప్లేడేల వర్తింపు, ఔట్ పోస్టులలో మౌలిక సౌకర్యాల కల్పన, ఎన్నికల సందర్భంగా విధుల నిర్వ హనలో ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐఎన్‌టియుసి యూనియన్‌గా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు కళవేణ శ్యామ్, గరిగే స్వామి, భీంరావు, ఏరియా నాయకులు వెంగల కుమారస్వామి, నీలం సదయ్య, రౌతు సత్యనారాయణ, వనదీప్, ఫిట్ కమిటీ నాయకులు తోట మల్లేష్, పోలెం శ్రీనివాస్, చక్రధర్, సత్యనారాయణ, తిరుపతి పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
కుమ్రంభీం జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
సిర్పూర్(టి), చింతలమానేపల్లి, కౌటాల, పెంచికల్‌పేట్, సిర్పూర్, దహేగాం, నార్నూర్, గాదిగూడ, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు),లింగాపూర్, తిర్యాణి, వాంకిడి, రెబ్బెన
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రభాత సమాచారం Digital Edition
నిర్మల్ జిల్లా వార్తలు
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

# ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- క్షేత్ర స్థాయిలో సర్వేను పరిశీలించిన కలెక్టర్



నిర్మల్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)

ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కోరారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు. మామడ మండలం న్యూ సాంగ్వి లో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి, వాటిపై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి సర్వే కోసం ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలోని రికార్డుల ఆధారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను గుర్తించామన్నారు. ఒక్కో బ్లాక్ కు ఒకరు చొప్పున ఎన్యూమరేటర్లను నియమించామని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే నిర్వహించాల్సిన తీరుపై వారికి శిక్షణ తరగతుల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించామని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు. సర్వే బృందానికి నిర్ణీత సమాచారాన్ని అందజేస్తూ, జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు.





## మత్స్యకారుల సంక్షేమంపై
# ప్రభుత్వం దృష్టి సారించాలి
### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



భైంసా, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)

మత్స్యకారుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం గడ్డెన్న వాగు ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలు వదిలే కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా మాట్లాడారు. ఈ సంవత్సరం 13 లక్షల ఇరవై వేల చేప పిల్లలను ప్రభుత్వం 100 శాతం రాయితీతో పంపిణీ చేస్తుందన్నారు. గత సంవత్సరం ఇరవై ఐదు లక్షల చేప పిల్లలు వదిలారని, ఈసారి కూడా అంతే మొత్తం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మత్స్యకారుల పక్షాన పోరాడతానన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో 364 చెరువుల్లో మూడుకోట్ల 25 లక్షల చేప పిల్లలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి మరింత రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఏడీతో పాటు మత్స్యకార సంఘం నాయకులు, కౌన్సిలర్లు గౌతం పింగ్లే, సువర్ణ పోశెట్టి, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, నాయకులు సోలంకే భీమ్రావు, రమేష్, పండిత్ రావు పటేల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట లింగురాం, బీజేపీ పట్టణ అధ్యక్షులు మల్లేష్, నాయకులు తూమొల్ల దత్తాత్రి పాల్గొన్నారు.

# భూగర్భ జలాలను సంరక్షించుకోవాలి




నిర్మల్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)

భూగర్భ జలాలను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్ బాబు తెలిపారు. బుధవారం సోఫీనగర్ లోని గురుకుల బాలికల పాఠశాలలో గర్భజలాల ప్రాముఖ్యతపై అవల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే భూగర్భ జలాల సంరక్షణకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రజలకు భూగర్భ జలాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. వర్షపు నీరు వృధా కాకుండా ఒడిసిపట్టేందుకై ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తెలిపారు. అనంతరం భూగర్భ జలాల సంరక్షణ పై నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డానియల్, హైడ్రాలజిస్టులు సుహాసిని, చంద్రశేఖర్ లు, వ్యవసాయ శాఖ అధికారులు వినోద్, అరుణ్, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలి

నిర్మల్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)

హోటళ్లలో వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని నిర్మల్ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్లో జిల్లా కేంద్రం లోని హోటల్ యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. కల్తీ ఆహార ఘటనలు పెరిగిపోతున్నాయని, ఘటనలు పునరావృతమయితే చర్యలు తప్పవన్నారు.

# నాణ్యమైన పత్తి తీసుకురండి.. మద్దతు ధరను పొందండి..!



కుభీర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం కుభీర్ మండల కేంద్రంలో నాగేష్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రారంభించారు. మార్కెట్ సెక్రటరీ గంగన్న ను, సీసీఐ అధికారులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 నుండి 12 మధ్యలో తేమ ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తారన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఆన్లైన్లో నమోదయినా పత్తి మాత్రమే కొనుగోలు చేస్తారని, రైతులు అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మార్క్ ఫెయిల్ రాష్ట్ర డైరెక్టర్ రేకుల గంగాచరణ్ మాజీ మండల అధ్యక్షులు వడ్నం జ్యోతినగేష్, బోయిడి విట్టల్, సావుల మల్లన్న, మాజీ జెడ్పీటీసీ వసంత రమేష్, ఫ్యాక్టరీ యజమానులు సంతోష్, అనుసేట్, నాయకులు యేశాల దత్తాత్రి, గులాబ్ నాయక్, రమేష్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
నిర్మల్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
నిర్మల్ సిటీ, సోన్, లక్ష్మణచాంద, దిలావర్‌పూర్, నర్సాపూర్ (జి)
సారంగాపూర్, ఖానాపూర్, మామడ, కుంటాల
కుభీర్, బాసర, తానూర్, లోకేశ్వరం, పెంబి, దస్తూరాబాద్
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో
మీ బయోడేటాను పంపండి.

# డీసీసీ అధ్యక్షుడికి పరామర్శ

కడెం, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)

బుధవారం నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కుచాడీ శ్రీహరి రావు మామయ్య జువ్వాడి సూర్య రావుమరణించగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు అర్పించి వారి కుటుంబ సభ్యులను ప్రగడ సానుభూతి తెలియజేస్తున్నా కడెం మండల కన్నపూర్ లోక నరేందర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ తక్కల రాధాసత్యనారాయణ, అంబేరిపేట్ ఎంపీటీసీ కట్ల సింధుజ సాగర్ ఉన్నారు.





## దివ్యాంగులకు బస్ పాస్‌లు అందజేత

**సారంగాపూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండలంలోని బోరిగాం గ్రామములో నిర్మల్ ఆర్టీసీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన 31 మంది దివ్యాంగులకు ప్రయాణంలో 50% రాయితీ గల బస్ పాసులను అందచేశారు. ఈ బస్ పాస్‌లు పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, డీలక్స్ బస్సులలో ఆఫ్ టికెట్ పై ప్రయాణం చేయవచ్చని ఆర్టీసీ బస్ పాస్ అధికారి రమణ తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమములో నిర్మల్ బస్టాండ్ స్టేషన్ మేనేజర్ ఏ.ఆర్.రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణ, వి.డి. సి.సభ్యులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్ఓను సన్మానించిన నాయకులు



**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

డీఎంహెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన నరేందర్ రాథోడ్‌ను జిల్లాకు చెందిన పలువురు ఆదివాసీ నాయకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకి తిరిగి బాధ్యతలు తీసుకోవడం గర్వకారణం అని, ఆదివాసీ ప్రజలకు అయన చేసిన సేవ కార్యక్రమాలు తనదైన శైలి లో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా ఛైర్మెన్ సేద్మకి ఆనందరావు, నాయకులు అర్కా శేష రావు, భీమ్ రావు, కుంరం, ఉద్దవ్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అచలాపూర్ విద్యార్థి ఎంపిక

**తాండూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అచలాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి ఏ.రాజ్ కుమార్ ఎంపికయ్యాడని ఆ పాఠశాల పీడి ఏ.సాంబమూర్తి బుధవారం తెలిపారు. ఈనెల ఐదవ తేదీన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రేసోనెన్స్ వరల్డ్ స్కూల్ లో జరిగిన జోనల్ స్థాయి ఎస్. జి. ఎఫ్ అండర్ 14 బాలుర విభాగం టోర్నమెంట్ లో ఏ.రాజ్ కుమార్ మంచిర్యాల జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించి ఆటలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని దీంతో ఈ నెల ఏడు నుండి తొమ్మిదివ తేదీ వరకు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ లో జరుగబోయే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో రాజ్ కుమార్ పాల్గొంటాడని పీడీ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. ఉమాదేవి, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు, శ్రీనివాస్, హరిప్రసాద్, భాస్కర్, రవి, శ్రీనివాస్, అంజిరెడ్డి, శ్రీనివాస్, జిల్లా సెక్రెటరీ ఫణి రాజా, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ చిలుకమ్మ, గ్రామస్తులు అభినందించారు.

# నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్

### సీఐ సైదారావు వాహనాల సీజ్

**కడెం, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ప్రజల రక్షణ చర్యలలో భాగంగానే పోలీసులు కార్డ్ అండ్ సెర్చ్ నిర్వహిస్తారని ఖానాపూర్ సీఐ సైదారావు అన్నారు. బుధవారం ఉదయం మండలంలోని కొత్త మద్దిపడగలో సీఐ సైదారావు ఆధ్వర్యంలో పోలీసులు కార్డ్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇళ్ళలో సోదాలు నిర్వహించి సరైన అనుమతి పత్రాలు లేని 51 ద్విచక్రవాహనాలు, 2 కార్లు, ఒక ఆటోలను స్వాధీనం చేసుకొని వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఖానాపూర్ సీఐ మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలని, ఎవరు కూడా బానిసలు కావద్దని హెచ్చరించారు. యువకులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, పట్టుదలతో వాటిని సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైనట్లైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేయాలి లేదా వెంటన్నె పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యండి అని తెలిపారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైనట్లైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేయాలి లేదా వెంటన్నె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయలన్నారు. కార్యక్రమంలో కడెం ఎస్సై ఎమ్. కృష్ణ సాగర్ రెడ్డి,ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్,దస్తూరాబాద్ ఎస్సై ఆర్.శంకర్, ఏఎస్సైలు భీమ్ రావు, పోలీస్ స్టేషన్ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంటింటి సర్వేలో కులాన్ని సవరించండి



**లక్షెట్టిపేట, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ఇంటింటి సర్వేలో ఎస్సిలో నేతకాని కులాన్ని సవరించాలని బుధవారం నేతకాని కులస్తులు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దిలీప్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా నేతకాని సంఘం రాష్ట్ర కార్యదర్శి పెరుగు తిరుపతి మాట్లాడుతూ మా కులాన్ని నేథ, అని కాకుండా నేతకాని అని సవరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రం లో 12లక్షల మంది నేతకాని కులస్తులు ఉన్నారు కొందరు మాల నేతకాని అని ప్రకటనలు వేస్తున్నారు దానిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో గువ్వల. సురేందర్ , జాడి. రమేష్ , ముడిమాడుగుల. మోగిలి , రత్నం.రాజన్న , గువ్వల. అబ్రహం , పెరుగు .మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులు సకాలంలో అందజేయాలి



**బెల్లంపల్లి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి నియోజకవర్గంలోని లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తాహసిల్దార్ కార్యాలయంలో ఉంచుకోకుండా వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని ఎంసిపిఐయు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం ఇచ్చే విషయం దేవుడెరుగు,అందివచ్చిన కళ్యాణలక్ష్మి చెక్కులను రెవెన్యూ అధికారులు సకాలంలో అందజేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.నియోజకవర్గ ఎమ్మెల్యే రాక కోసం ఆడబిడ్డల ఎదురు చూపులు చూడటం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. దాదాపు15రోజుల క్రితం కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులు తాహసీల్దార్ కార్యాలయానికి వచ్చాయని,ప్రతి రోజు పదుల సంఖ్యలో బాధితులు తాహసిల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతున్నారని అన్నారు.ఈ విషయమై బెల్లంపల్లి తాహసిల్దార్ పట్టించు కోకుండా ఎమ్మెల్యే ప్రోగ్రాం పెట్టి చెక్కులు ఇస్తామని చెప్పడం బాధాకరమని అన్నారు.గత కొన్ని నెలల నుండి లబ్ధిదారులు ఎదురుచూస్తున్న చెక్కులు వచ్చినప్పటికి తాహసిల్దార్ కార్యాలయంలో పెట్టుకొని ఎమ్మెల్యే ప్రోగ్రాం కోసం వేచి చూడడం సబబు కాదని,ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ జపం పాటించరాదని, సంబంధిత లబ్ధిదారులకు వెంటనే కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి పసుల వెంకటేష్, పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,మహిళా జిల్లా కార్యదర్శి దుర్గం లక్ష్మి,కాంపల్లి రాధ పాల్గొన్నారు.

# నార్నూర్‌లో ఘనంగా జల్ ఉత్సవం

**నార్నూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ మండలంలో బుధవారం జల్ ఉత్సవాన్ని ఉత్సాహపూర్వకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు పాఠశాల విద్యార్థులు, బ్లాక్ అధికారులు, ప్రత్యేకాధికారి మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇంజనీర్ ఇన్‌చీఫ్ (ఈఈ) రూరల్ వాటర్ సప్లై (ఆర్‌డబ్ల్యూఎస్) వివిధ జల వనరుల వివరాలను అందించడంతోపాటు, ప్రజలకు అవగాహన కల్పించడానికి ఫాక్ట్ షీట్లను పంచడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని స్థాయిల అధికారులు, ప్రజలు జల సంరక్షణపై ప్రతిజ్ఞ చేయగా, ఆర్‌డబ్ల్యూఎస్, మండల ప్రత్యేకాధికారులు, విద్యార్థులు కలిసి జలభాండన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పలు సాంస్కృతిక ప్రదర్శనలు కూడా నిర్వహించబడ్డాయి, ఇవి నీటి సంరక్షణకు ప్రాధాన్యతను స్మరింపజేస్తూ ప్రజల్లో జాగ్రుతి కలిగించాయి.





### ముగిసిన కంపెనీ లెవెల్

## ఫుట్బాల్ టోర్నమెంట్



**మందమర్రి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో కంపెనీ లెవెల్ ఫుట్బాల్ టోర్నమెంట్ ఏరియా జనరల్ మేనేజర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో జరుగుతున్న కంపెనీ లెవెల్ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ గెలుపు ఓటములు సహజమని విన్నర్స్ గా గెలిచిన శ్రీరాంపూర్ ఏరియా వారిని అభినందిస్తూ కొలిండియా స్థాయిలో సింగరేణికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. రన్నర్స్ గా గోదావరిఖని ఒకటి రెండు క్రీడాకారులకు బహుమతులను అందించారు. ఈ రెండు రోజుల టోర్నమెంట్ కార్యక్రమంలో చక్కటి ఏర్పాట్లు చేసినటువంటి ఏరియా కార్యదర్శి కోఆర్డినేటర్ ఆర్గనైజర్స్‌ను, స్పోర్ట్స్ సూపర్వైజర్లను అభినందించారు. కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ దాగం మల్లేష్ సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షుడు రమేష్ డబ్ల్యూ.పి.ఎస్.జి.ఏ కార్యదర్శి కార్తీక్ స్పోర్ట్స్ సూపర్వైజర్ సూపర్వైజర్లు జాన్ వెస్లీ సిహెచ్ అశోక్ ఎస్ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత షుగర్ పరీక్షలు

**దండేపల్లి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మార్నింగ్ వాకర్స్‌కి ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంల ోలయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జున్. లయన్ రమేష్.ల్యాబ్ మల్లేష్ ఎడ్ల రాజన్న.వాకింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మైదం రమేష్, ముత్తినేని, గోపాల్,మైలరాపు సత్యనారాయణ, బద్రి శ్రీనివాస్ బంగారు లక్ష్మణ్, చందు,సంతోష్ పాల్గొన్నారు.



# అన్ని వివరాలతో ప్రజలు సిద్ధంగా ఉండాలి

## ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా







- ఆదిలాబాద్ జిల్లాలో పకడ్బందీగా సర్వే
- జిల్లాలో 1.97లక్షల ఇళ్ల గుర్తింపు
- క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా జిల్లా ప్రజలు ఉత్తమ పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కోరారు. స్థానిక ఓల్డ్ హౌసింగ్ బోర్డులో బుధవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే - సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా ప్రారంభమైన ఇండ్ల జాబితా సర్వేను జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా జిల్లాలో ఈ సర్వే రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో పకడ్బందీగా ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ సర్వే కోసం ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 1,97,000 కుటుంబాలు ఉన్నట్లు గుర్తించారన్నారు. ఈ సర్వే కోసం 213 మంది ఎనిమిటర్లను నియమించామని తెలియజేశారు. ఈ సర్వే ద్వారా ఏ ఒక్క ఇంటిని కూడా తప్పిపోకుండా గుర్తించి వారు పూర్తి వివరాలను డీటెయిల్స్ లో తమ సిబ్బంది నమోదు చేసుకుంటారని పేర్కొన్నారు. ఈ సర్వేలో భాగంగా తమ దృష్టికి కొన్ని సమస్యలు వచ్చాయని ముఖ్యంగా ఆదిలాబాద్‌లో కొంతమంది అద్దె ఇళ్లలో ఉంటున్న వారు సర్వే కోసం వెళ్లిన వారితో తమ వివరాలు గ్రామాల్లో నమోదు చేసుకుంటామని తెలియజేస్తున్నారని వెల్లడించారు. ఇలాంటి వారు తమ గ్రామాలలో సర్వేకు వచ్చిన అధికారులకు ముందస్తుగా అక్కడే నమోదు చేసుకునేందుకు పూర్తి వివరాలు సిద్ధం చేసుకుని ఉండాలని సూచించారు. వారు నివసించే ప్రాంతంలోని పూర్తి నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు అడవి ప్రాంతంలో ఉండేవారు సైతం తమ అటవీ హక్కు పత్రాలను తమ వద్ద ఉంచుకొని సహకరించాలని కోరారు. ప్రస్తుతం ఇండ్ల జాబితాను గుర్తించేందుకు సర్వే కొనసాగుతుందని రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి సర్వే కోసం డీటెయిల్స్ బుక్ లెట్ వచ్చిన అనంతరం అన్ని వివరాలు నమోదు చేస్తారని, అందుకు జిల్లా ప్రజలంతా సిద్ధంగా ఉండాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆయా కాలనీ కౌన్సిలర్లు సర్వే సిబ్బందికి, మున్సిపల్ సిబ్బందికి సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఇందులో వార్డ్ కౌన్సిలర్ అంబకంటి అశోక్, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, ఇతర ప్రజాప్రతినిధులు, మున్సిపల్ బిల్ కలెక్టర్ తదితరులు ఉన్నారు.

## పశు వైద్యాధికారికి ఘన సన్మానం



**సారంగాపూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండల పశువైద్యాధికారి షేక్ ముక్తార్ సుమారు 11 సంవత్సరాలుగా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన రైతులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి ముక్తార్ ని గ్రామస్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మోమోంటోలను అందజేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ.. రైతులకు వెన్నంటి ఉండి పశువులకు ఏ జబ్బు వచ్చినా నయం చేసే భాధ్యత తీసుకుంటామన్నారు. సమస్య ఏదైనా.. పరిష్కారానికి కృషి చేసిన అధికారి డాక్టర్ ముక్తర్ అని, ఆయన సేవలను మండల వాసులు ఎవరూ మరువలేరని అన్నారు. నూతనంగా వచ్చిన వైద్యాధికారి శ్రీకర్ రాజు సైతం పశు పోశకులకు అందుబాటులో ఉండి పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య, తాజా మాజీ సర్పంచ్ సుజాత నర్సారెడ్డి, గోనింద్ రెడ్డి, నారాయణ రెడ్డి, మాణిక్ రెడ్డి, భోజారెడ్డి రైతులు పాల్గొన్నారు.

## నీట మునిగి రెండు ఆవులు మృతి



**లోకేశ్వరం, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ప్రమాదవశాత్తు నీట మునిగి ఆవులు మృతి చెందిన ఘటన లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. బుధవారం నగర్ గ్రామంలోని చిన్న గంగన్నకి చెందిన రెండు ఆవులు స్థానిక చెరువులో నీరు తాగేందుకు వెళ్లాయి. చెరువులో జేసీబీతో తవ్విన గుంతలో పడి మృతి చెందినట్లు బాధిత రైతు తెలిపారు. ప్రభుత్వం తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

## పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా

# 4200 ఎకరాలకు సాగునీరు

### పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్‌కు భూమి పూజ చేసిన ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



**లోకేశ్వరం, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4200 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు ఎమ్మెల్యే రామారావు పటేల్ తెలియజేశారు. బుధవారం లోకేశ్వరం మండలం లోని పిప్రి గ్రామంలో పనులకు భూమి పూజ చేసిన సందర్భంగా అయన మాట్లాడారు.. గత ప్రభుత్వ హయాంలో 77 కోట్లు మంజూరు కాగా అప్పటి పాలకులు పట్టించుకోలేదన్నారు.. పిప్రి పేరున ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ఆ గ్రామానికే నిధులు కేటాయించ లేదన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు ప్రభుత్వం తో కొట్లాడి అదనంగా 19 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించానన్నారు.. రైతంగా సంక్షేమమే తన ధ్యేయమని తలాపున ఉన్న గోదావరి జలాలను వినియోగించుకోని మన ప్రాంతం సస్యశ్యామలం అయ్యేందుకు ముందుకు సాగుతానన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిస్థాయిలో పూర్తయితే పిప్రి,లోకేశ్వరం, నగర్ బాగాపూర్, ధర్మోరా, గోడిసేరా, రాయపూర్ కాండ్లి, మోలా గ్రామాల్లో 4200 ఎకరాల భూమికి సాగునీరు అందుతుందన్నారు. ప్రతి గుంటకు సాగునీరు అందించడమే తన ధ్యే యమన్నారు. ఇప్పటివరకు పాలకులు సాగునీటిపై దృష్టి సారించకపోవడం మన దురదృష్టం అన్నారు. రైతులంతా సంఘటితంగా ఉండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. పిప్రి గ్రామస్తుల సత్కారం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిప్రి గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించడానికి ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రభుత్వం నుండి అదనంగా 19 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఘనంగా స్వాగతించి, సత్కరించారు.. ఎమ్మెల్యే చొరవతో తమ చిరకాల వాంఛ తీరిందని, 400 ఎకరాలకు సాగునీరు అందితే తమ గ్రామం సస్యశ్యామలమవుతుందన్నారు.

నిధులు మంజూరు చేయించిన పటేల్‌కు రైతాంగం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రామారావు పటేల్ అపర భగీరథు డి లా వ్యవహరిస్తూ సాగునీటి రంగంపై ప్రత్యేక దృష్టి సారించడం ఇక్కడి రైతులు చేసుకున్న అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## 'ఫాల్స్ కేసు నమోదు చేసిన సీఐ, ఎస్సైలపై చర్యలు తీసుకోవాలి'

**భైంసా, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ఫాల్స్ కేసు నమోదు చేసిన సీఐ ఎం.ప్రవీణ్ కుమార్, ఎస్ఐ బి.విక్రమ్ ల పై చర్యలు తీసుకోవాలని బాధితుడు సి.శేఖర్ మంగళవారం నిర్మల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫాల్స్ కేసు నమోదు చేయడంతో ఉద్యోగంలో ఉన్న తనకు ప్రొబిషన్ పీరియడ్ కాలానికి ఇబ్బంది అవ్వడమే కాకుండా ఇంక్రిమెంట్ ఆగిపోయిందని, దీంతో మానసికంగా ఎంతో కృంగిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి ఇల్లీగల్ గా ఫాల్స్ కేసు నమోదు చేసిన సీఐ, ఎస్సైల పై జిల్లా ఎస్పీ న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

### వాహనదారులు రోడ్డు భద్రత

## నియమాలను పాటించాలి

### 20 స్టాపర్‌లను ప్రారంభించిన ఎస్పీ

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

రోడ్డు భద్రత నియమాలను ప్రజలందరూ పాటించాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. బుధవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో స్టాపర్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని విరాళంగా ఇచ్చిన 20 స్టాంర్లను అతిధుల సమక్షంలో ప్రారంభించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నందున ట్రాఫిక్ సిఐ విజ్ఞప్తి మేరకు అడిగిన వెంటనే 20 అత్యంత నాణ్యత కలిగిన స్టాపంర్లను అగర్వాల్ ఓం ప్రకాష్, వారి కుమారులు జిల్లా పోలీసు వ్యవస్థకు అందజేశారు. ఈ స్టాంర్లు దాదాపు 3 లక్షల విలువ చేసేదిగా ఉంటాయని ఆదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ ద్విచక్ర వాహనంపై, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.

**సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపవద్దు**

సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపంవద్దని, అతివేగం ప్రాణాలకు హానికరం అనే విషయాలను తెలియజేస్తూ ఉన్న 20 స్టాపర్లను ఆవిష్కరించారు. ఈ స్టాపర్లను రద్దీ ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో ట్రాఫిక్ నియంత్రణకై వినియోగించాలని సూచించారు. స్టాపర్లను అందజేసిన అగర్వాల్ కుటుంబానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. సమాజ సేవలో ముందుంటూ తనకంటూ పట్టణంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన అగర్వాల్ ఓం ప్రకాష్ వారి కుటుంబ సభ్యులకు శాలువా పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అమిత్ అగర్వాల్, గజానంద్ అగర్వాల్, పట్టణ సీఐలు సునీల్, కరుణాకర్, ప్రణయ్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభాత సమాచారం

## MOVIE TIME




## పుష్ప లేడిస్ స్పెషల్

నెల రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప సందడి మొదలుకానుంది. ఇప్పటికే ఓవర్సీస్‌కు సంబంధించి బుకింగ్ స్టార్ట్ అవ్వగా.. ఇండియాలో ఎప్పుడు స్టార్ట్ అవుతాయా అని ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా తాజాగా అరుదైన రికార్డును క్రియేట్ చేయబోతుంది. చరిత్రలో మొట్టమొదటి సారి మహిళలకు ఫ్యాన్స్ షో వేయబోతున్నారు. అదికూడా ఒక తెలుగు హీరోకి తెలుగు రాష్ట్రాల్లో కాకుండా కేరళలో కావడం విశేషం. అవును పుష్ప సినిమాకు మహిళలకు ప్రత్యేక షో వేయబోతున్నట్లు అల్లు అర్జున్ కేరళ ఫ్యాన్స్ ప్రకటించారు. ఉదయం 7 గంటలకు ఈ షో ప్రదర్శించబోతున్నట్లు ఫ్యాన్స్ ప్రకటించారు. దీంతో ఏ హీరోకి లేని ఒక రికార్డును అల్లు అర్జున్ క్రియేట్ చేయబోతున్నాడు.







## ఓటీటీలోకి దేవర

మాసివ్ హిట్స్ లో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా నటించిన భారీ పాన్ ఇండియా సినిమా "దేవర" ఒకటి. ఎన్నో అంచనాలు నడుమ వచ్చిన ఈ సినిమా తారక్ కెరీర్ లో ఒక బ్లాస్టింగ్ హిట్ అయ్యింది. ఇక ఈ సినిమా ఓటీటీ రిలీజ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ డేట్ ని ఫైనల్ గా ఇచ్చేసింది. 8వ తేదీ నుంచే సౌత్ భాషల్లో స్ట్రీమింగ్ కి తీసుకొస్తున్నట్టు కన్ఫర్మ్ చేసేశారు. మరి థియేట్రికల్ వెర్షన్ కి ఓటీటీ వెర్షన్ కి కొన్ని నిమిషాలు తేడా ఉండడం గమనార్హం. థియేటర్స్ లో 2 గంటల 55 నిమిషాల ప్రింట్ తో వస్తే ఓటీటీకి మాత్రం 2 గంటల 51 నిమిషాలతో మాత్రమే వస్తుంది. ఈ చిన్న మార్పుతో రాబోతుంది అని చెప్పాలి. మరి దేవర లో ఏమన్నా సీన్స్ కట్ చేసేసారా లాంటిది ఈ 8వరకు ఆగితే తెలుస్తోంది.

## రామాయణం.. రిలీజ్ డేట్ లాక్

బాలీవుడ్ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ రామాయణం సినిమాకు సంబంధించి బిగ్ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా విడుదల తేదీకి సంబంధించి మేకర్స్ బిగ్ అనౌన్స్‌మెంట్‌ను ఇచ్చారు. ఈ సినిమాను రెండు పార్టులుగా తీసుకురానుండగా.. ఫస్ట్ పార్ట్‌ను దీపావళి కానుకగా 2026లో అలాగే రెండో పార్టును దీపావళి కానుకగా 2027లో రిలీజ్ చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేసింది. భారతీయ ఇతిహాసం ఆధారంగా రానున్న ఈ సినిమాకు దంగల్ ఫేమ్ నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, శాండల్‌వుడ్ స్టార్ యష్ రావణుడిగా నటించనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్నట్లు సమాచారం.




## వరదా

టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న మల్టీస్టారర్ చిత్రాల్లో 'భైరవం' ప్రేక్షకుల దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమాను దర్శకుడు విజయ్ కనకమేడల డైరెక్ట్ చేస్తుండటంతో ప్రేక్షకుల్లో ఈ సినిమాపై మంచి పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అవుతున్నాయి. ఇక ఈ సినిమా నుంచి రీసెంట్‌గా హీరో బెల్లంకొండ శ్రీనివాస్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఇక ఈ సినిమా నుంచి తాజాగా మరో హీరో నారా రోహిత్‌కి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో నారా రోహిత్ 'వరదా' అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నాడు. పూర్తి యాక్షన్ మోడ్‌లో ఉన్న నారా రోహిత్ ఈ సినిమాలో సరికొత్త లుక్‌తో కనిపిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో మరో నటుడు మంచు మనోజ్ కూడా నటిస్తున్నాడు. త్వరలోనే ఆయన పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ని కూడా మేకర్స్ రిలీజ్ చేయనున్నారు.




## ఉపాధి అవశాకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ కొలువులే కాకుండా ప్రభుత్వం తరపున ప్రయివేట్ రంగంలో కల్పించే ఉపాధి అవశాకాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మిల్కా అన్నారు. బుధవారం ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో కేవెల్ గ్రూప్ సంస్థలో సూపర్వైజర్, హెల్పర్స్ కోసం జాబ్ మేళా నిర్వహించారు. నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై హైదరాబాద్‌లో పని చేసేందుకు ఒప్పుకున్నారు. త్వరలో వారికి హైదరాబాద్ లోని మెడ్చల్ లో గల కేవెల్ గ్రూప్ వేర్ హౌజ్ లో ఇంటర్వ్యూలను నిర్వహిస్తామని కంపెనీ ప్రతినిధి అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి మిల్కా మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఎంపిక చేసిన కంపెనీల్లోనే ఉద్యోగ అవశాలు కల్పించడం జరుగుతుందన్నారు. పని ప్రదేశంలో ఎలాంటి ఇబ్బందులు తమకు సమాచారం ఇవ్వాలన్నారు. పదవ తరగతి పాస్ అయిన వారికి 17 వేల రూపాయల వేతనంతో ఉద్యోగం కల్పిస్తున్నారన్నారు. పని ప్రదేశంలో మరోలా ఉంటుందని చాలా మంది చెబుతున్నారన్నారు. ప్రభుత్వం ద్వారా కంపెనీల ఎంపిక చేసి అందులో ఉద్యోగాలు కల్పిస్తున్నామని భయం లేకుండా ఉద్యోగాల్లో చేరాలన్నారు.

## గ్రూప్-3పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి



**నిర్మల్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

గ్రూప్-3 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో నిర్వహించనున్న గ్రూప్-3పరీక్షల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 17, 18 వ తేదీలలో నిర్వహించనున్న గ్రూప్-3పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణకు జిల్లా కేంద్రంలో 24 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 8124 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఏవైనా ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తితే ప్రాథమిక చికిత్స అందించడానికి వీలుగా పరిక్ష కేంద్రాలలో వైద్య సిబ్బందిని, మందులను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష జరిగే సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని, జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు సమయానికి చేర్చేం దుకు వీలుగా ఆయా రూట్లలో సరిపడినన్ని ప్రత్యేక బస్సులను నడపాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఈఓ రవీందర్ రెడ్డి, పరీక్షల ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి గంగారెడ్డి, డిఎంహెచ్ఓ రాజేందర్, మున్సిపల్ కమిషనర్ అహ్మద్ ఖమర్, ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను కలిసిన సార్క్ నేషన్ సభ్యులు



**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ సివిఎన్ రాజును సార్క్ నేషన్స్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు కలిశారు. బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కలిసి శాలువ, పూల బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా సార్క్ హ్యూమన్ రైట్స్ గురించి కమిషనర్ కు వివరించారు. అనంతరం పలు విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి ఉదయ్ కిరణ్, జిల్లా చైర్మన్ రాజ్ సిద్ధార్థ్, సభ్యులు శివకుమార్, షేక్ ఆలం సందీప్‌లు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా భాస్కర్ రెడ్డి

**బెల్లంపల్లి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి నూతన కూరగాయల మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా భాస్కర్ రెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన కూరగాయల వ్యాపారుల సమావేశంలో నూతన కమిటీకి ఎన్నిక జరగగా ఈ ఎన్నికల్లో భాస్కర్ రెడ్డి అధ్యక్షునిగా ఎన్నికైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన భాస్కరరెడ్డి మాట్లాడుతూ వ్యాపారులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొమ్ముల సురేష్, వ్యాపారులు పాల్గొన్నారు.

# పెన్షనర్‌ల పెండింగ్ డీఏలను చెల్లించాలి




## కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ల నిరసన

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

పెండింగులో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్లకు డీఏ, డీఆర్ లను వెంటనే ప్రకటించి అమలు చేయాలని పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సంఘం జిల్లా అధ్యక్షుడు శశికాంత్ డిమాండ్ చేశారు. ఈ విషయమై బుధవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల ఏరియర్స్ బిల్లులను (గ్రాట్యుటీ, కమ్యుటేషన్, పీఆర్సీ ఏరియర్స్, లీవు ఎన్క్యాస్మెంట్, జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్సు, ఎల్బిఎఫ్, మెడికల్ రీ ఎంబర్స్మెంట్ ఇతర బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. కమ్యుటేషన్ వాల్యూ ఆఫ్ పెన్షన్ సివిపిని 15 సంవత్సరాలు కాకుండా 12 సంవత్సరాలకే రిస్టోర్ చెయ్యాలన్నారు. కోర్టుకు పోయినవారికే కాకుండా జనరలైజ్ చేసి కోర్టుకు పోనివారికి కూడా వర్తింపజేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈహెచ్ఎస్ క్రింద హెల్త్ కార్డులపై గరిష్ట పరిమితిలేని నగదు రహిత వైద్య చికిత్సలను అన్ని కార్పోరేట్ వైద్యశాలల్లో నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. అర్హత కలిగిన ఈపీఎస్ పెన్షనర్లకు ఆసరా పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. ప్రతి జిల్లాలో వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కేంద్రాలలో సుశిక్షుతులైన డాక్టర్లను, తగిన సిబ్బందిని నియమించి అన్ని రకాలైన ఔట్ పేషెంటు జబ్బులను గుర్తించి ఉచిత టెస్టులు చేసి ఉచిత మందులు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి, పెన్షనర్ లు పాల్గొన్నారు.



## కెరామెరి ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

**కెరామెరి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా సహకార్య దర్శి షేక్ జాఫర్, ఉపాధ్యక్షులు సతీష్, మాట్లాడుతూ అధ్యయనం, పోరాటం, అనే నినాదాలతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం, అనే లక్ష్యాలతో ఎస్ఎఫ్ఐ మొదటి మహాసభలు 1970లో తిరునంతపురంలో జరిగాయని స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల అయినప్పటికీ నిజమైన స్వాతంత్రం మనకు రాలేదని ఇప్పటికీ చాలామంది తినడానికి దొరకక ఆకలితో మరణిస్తున్నారని ఏ రోజైతే పేద ప్రజలకు, కూడు, గూడు, గుడ్డ, అందుతుందో ఏ రోజైతే పేద విద్యార్థుల కనీస సౌకర్యాలు తీరుతాయో ఏ రోజైతే మహిళల మీద జరిగే హత్యా చారాలు అంతం అవుతాయో ఆరోజే నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అని అన్నారు. విద్యార్థి రంగాన్ని అభివృద్ధి చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాబోయే కాలంలో విద్యార్థి ఉద్యమాలు తప్పవని, కనీసం ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు.

## సైబర్ నేరాల పట్ల వృద్ధులు అప్రమత్తంగా ఉండాలి



**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

సైబర్ నేరగాళ్లు వయోవృద్ధులను లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడుతూ డబ్బులను కాజేస్తున్నారని, దీనిపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డీఎస్పీ హసీబ్ ఉల్లా అన్నారు. బుధవారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ భవనంలో సీనియర్ సిటిజన్లకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఐటీ కోర్ సిబ్బంది సైబర్ నేరాగాళ్లు ఫోన్ చేసే విధానం, ఓటీపీ అడిగే తీరుపై రూపొందించిన వీడియోను చూపించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డీఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు వయోవృద్ధులను లక్ష్యంగా చేసుకుంటున్నారన్నారు. హైదరాబాద్లో ముగ్గురు సీనియర్ సిటిజన్ల నుంచి దాదాపు 10 కోట్ల రూపాయలను దోచుకున్నారని తెలిపారు. అందుకే సైబర్ మోసాలపై అధికారుల ఆదేశాల మేరకు వయోవృద్ధులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పార్టైం జాబ్, యాప్ లో డబ్బులు పెట్టితే లాభాలు వస్తాయని చెబుతారన్నారు. కొన్ని రోజులు లాభాలు ఇచ్చి తరువాత యాప్ ను క్లోజ్ చేస్తారన్నారు. ఇలాంటి ఘటనలు పట్టణంలో జరిగాయని అనేక మంది డబ్బులను పొగొట్టుకున్నారన్నారు. అపరిచిత నంబర్ల నుంచి కాల్ వచ్చి ఓటీపీలు అడిగితే చెప్పొద్దన్నారు. సైబర్ మోసానికి గురైతే 1930కు కాల్చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేవిదాస్ దేశ్పాండే, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**జైపూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని బుధవారం జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం నజీర్ పల్లి బ్రిడ్జి వద్ద టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామం నుండి బొలెరో వాహనంలో తరలిస్తున్న 20 క్వింటాళ్ల బియ్యాన్ని టాస్క్ ఫోర్సు సీఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ లచ్చన్న, సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బియ్యం, వాహనాన్ని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.



### సర్వేలో నిర్లక్ష్యం వహించిన

# అధికారులకు షోకాజ్ నోటీసులు



**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే లో నిర్లక్ష్యం వహించిన ఇచ్చోడ మండలం ఎంపీడీఓ, ఏఓ, పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈమేరకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం మండలంలోని గెర్జం, ముక్రా కె గ్రామాల్లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రారంభమైన ఇండ్ల జాబితా సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా గెర్జం గ్రామంలో ఇళ్ల జాబితా సర్వే సరిగా నిర్వహించకపోవడంతో పాటు, స్టిక్కర్ల పై సరైన వివరాలు నమోదు చేయకపోవడం, సర్వే కు సంబంధించి మ్యాప్ ద్వారా ఎక్కడి నుంచి ఎక్కడి వరకు సర్వే నిర్వహించాలో ముందుగా నిర్ధారించక పోవడం, సర్వేలో తప్పులు నమోదు చేయడంతో ఎంపీడీఓ లక్ష్మణ్, ఏఓ ఏ.కైలాస్, పంచాయతీ సెక్రటరీ సయ్యద్ ఏజాజ్ హస్మి లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత కొద్ది రోజుల నుంచి సమగ్ర ఇంటింటి జాబితాపై శిక్షణ ఇచ్చినా విధులు సక్రమంగా నిర్వహించకపోవడంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులలో నిర్లక్ష్యం వహించినందున వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు చెప్పారు. అనంతరం ముఖారా కె ఇంటింటి సర్వేను పరిశీలించి పకడ్బందీగా ఇండ్ల జాబితా వివరాలు నమోదు చేయాలని సూచించారు. అలాగే ఇచ్చోడ మండలం ముఖర కె లో సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాన్ని, ఏపుగా పెరిగిన టెకుచెట్లను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట జెడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ, ఏఓ, పంచాయతీ సెక్రటరీ , కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండలంలోని సత్తనపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప్రారంభించారు. ఈ సందర్భంగా సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ,మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమానికి ఇంటికి వస్తున్నటువంటి అధికారులకు ప్రజలకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు అడిగిన వివరాలకు సమాధానం చెప్పి సర్వే కార్యక్రమాన్ని పూర్తిచేయాలన్నారు.



# గర్భిణుల మరణాలు తగ్గించేందుకు చర్యలు

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

గర్భస్థ మహిళల మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో గర్భస్థ మరణాలపై వైద్యశాఖ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భం దాల్చిన వెంటనే మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, హై రిస్క్ గర్భిణులను గుర్తించాలన్నారు. అవసరమైన మందులను అందించాలని తెలిపారు. హై రిస్క్ గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ ఉంచి, అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో నమోదైన గర్భస్థ మహిళల మరణాల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హై రిస్క్ గర్భిణులను ఫోన్ల ద్వారా సంప్రదించి వారి ఆరోగ్యంలో ఏవైనా సమస్యలు ఉంటే వాటికి తగిన సూచనలు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి సరిపడిన వైద్య సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు. వైద్యాధికారుల సమన్వయ సహకారంతో జిల్లాలో గర్భస్థ మరణాలను నియంత్రించాలన్నారు. ప్రతి గర్భిణీ మహిళకు ఆరోగ్యం, పోషక ఆహార ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. రక్తహీనత నివారణ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలలో హృద్రోగాల నిర్ధారణకై సంబంధిత ఎకో పరీక్ష నిర్వహించేందుకు అవసరమగు సామాగ్రిని సమకూర్చుకోవాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, వైద్యాధికారులు శ్రీనివాస్, సురేష్, సౌమ్య, సరోజ, నయన రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థినుల ఆరోగ్యంపై

# ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### మహిళా కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు



**వాంకిడి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

గిరిజనఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరీబాయి, ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి పేర్కొన్నారు. బుధవారం వారు గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుకుసున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన, మంచి నీటి వసతులపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం చేస్తున్న వంటకాలను పరిశీలించారు. వంటశాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని వంటసామాగ్రిని శుభ్రంగా కడిగి వంటకాలు చేయాలన్నారు. విద్యార్థినులకు ఎప్పటికప్పుడు వైద్యపరీ క్షలు నిర్వహిస్తూ అనారోగ్యానికి గురైన విద్యార్థినులకు సకాలంలో వైద్యం అందించాలన్నారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినుల ఆరోగ్యంపై వాకబు చేశారు. విద్యార్థి నులకు మెరుగైనవైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. పాఠశాలలో ఉన్న సమ స్యలను ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

**విద్యార్థులను పరామర్శించిన రాష్ట్ర కమిషన్ సభ్యులు..**

వాంకిడి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమబాలికల పాఠశాలలో అస్వస్థతకు గురై జిల్లాకేంద్రంలోని ఓప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు త్రిష, సాయికీర్తనను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలదేవి బుధ వారం పరామర్శించారు. విద్యార్థినుల ఆరోగ్యపరిస్థితిని వైద్యుడు ప్రసాద్‌ను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యాన్ని అందించాలన్నారు. ఆశ్రమపాఠశాలలో సంఘటనపై విచారణ జరిపించి సరైనన్యాయం అందేలా చూస్తామన్నారు.

**కోలుకుంటున్న విద్యార్థినులు..**

ఆశ్రమ పాఠశాలలో అనారోగ్యానికి గురైన విద్యార్థినులు కోలుకుంటున్నారు. మంచిర్యాల, కాగజ్ నగర్, ఆసిఫాబాద్, వాంకిడి ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన విద్యార్థినులు కోలుకోవడంతో వారిని డిశ్చార్జ్ చేసి పాఠశాలకు తరలించారు. ఆశ్రమపాఠశాలలో ఎప్ప టికప్పుడు వైద్యపరీక్షలు చేస్తూ వైద్యం అందిస్తున్నట్లు హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన




**కడెం, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో బుధవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు అవగాహన కల్పించారు. రైతన్నలు వరి పంట, పసుపు పత్తి పంటలతో పాటు ఆయిల్ ఫామ్ పంటకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయిల్ ఫామ్ మొక్కలతో పాటు అదే భూమిలో పలు పంటలను పండించవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ పట్టణ, కడెం మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల ఆస్తులను రక్షించే

# శిక్షణను నేర్చుకోవాలి

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

పోలీస్ ఉద్యోగంలో పనిచేసే అధికారులు , సిబ్బంది స్వీయ రక్షణతో పాటు ప్రజల ఆస్తులను కూడా రక్షించాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. ఆదిలాబాద్ జిల్లా సాయుధ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సిబ్బందికి అసాంఘిక సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు స్వీయ రక్షణతో పాటు ప్రభుత్వ ఆస్తులను, ప్రజల ప్రాణాలను కాపాడే సమయంలో చేసే మాబ్ ఆపరే షన్ శిక్షణను గురించి వివరించారు. మాబ్ ఆపరేషన్ లో పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరు రైట్ గేర్ ఎక్విప్మెంట్, లాటి, హెల్మెట్, బాడీ ప్రొటెక్టర్ లాంటివి ఖచ్చితంగా ధరించి పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అద నపు ఎస్పి ఆపరేషన్ బి సురేందర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎ చంద్రశేఖర్, రిజర్వ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ, సాయుధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.